## బంగ్లాదేశ్ మైనారిటీ హిందువులపై దాడులను పౌర సమాజం నిరసించాలి




5

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శుక్రవారం 06 డిసెంబర్ 2024    తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# పారిశ్రామికంగా బుగ్గపాడు అభివృద్ధికి ప్రత్యేక చర్యలు...







- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు
- మహిళలను కోటీశ్వరులు చేసేందుకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం
- మహిళలకు ప్రత్యేక ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు స్థలాన్ని గుర్తించాలి
- రైతుల ఆదాయం పెరిగేలా ఆహారశుద్ది పరిశ్రమలను స్థాపించాలి
- సత్తుపల్లి మండలం బుగ్గపాడు ఫుడ్ పార్కును ప్రారంభించిన మంత్రులు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పారిశ్రామికంగా బుగ్గపాడు అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. గురువారం సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన మెగా ఫుడ్ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్, టి.జి.ఐ.ఐ.సి. చైర్మన్ టి. నిర్మల జగ్గా రెడ్డి, హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావులతోంమిగతా 2లో..

## హరీష్ రావుని ఎదుర్కొనే దమ్ము లేక అక్రమంగా అరెస్టు

- బీఆర్ఎస్ నేతలు తాతా, సండ్ర

4



## ఈనెల 8న ఓహో.. మేఘ మాలా సినీ సంగీత విభావరి

4





## నేడు భక్త రామదాసు ఆడిటోరియంలో మహిళల రిజర్వేషన్లపై సదస్సు

- కరపత్రాల ఆవిష్కరణ

3

## రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ మోసం

- రైతు రుణమాఫీ పై నేటి నుంచి రైతు పోరు బాట
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

3

## తెలంగాణ ఉద్యమకారుడి పాడె మోసిన ఎంపీ వద్దిరాజు

భాస్కర్ కు కడసారి వీడ్కోలు

4



# పారిశ్రామికంగా బుగ్గపాడు అభివృద్ధికి ప్రత్యేక చర్యలు...

(మొదటిపేజీ తరువాయి..)

కలిసి పాల్గొన్నారు. సభాస్థలి వద్ద తెలంగాణ నూనె గింజల ఉత్పత్తిదారులు సహకార సమాఖ్య లిమిటెడ్, తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం, కోకోనట్ డెవలప్మెంట్ బోర్డు వారు ఏర్పాటు చేసిన వ్యవసాయ స్టాల్ లను మంత్రులు, ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం సభాస్థలిపై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఖమ్మం జిల్లా చైతన్య వంతమైన జిల్లా అని, రాజకీయంగా, విద్యా పరంగా ముందు ఉన్న జిల్లా ఖమ్మం జిల్లా అని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళ రావు సత్తుపల్లి నుంచి ప్రాతినిధ్యం వహించారని, అదేవిధంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హయంలో ఇక్కడ రోడ్లు, కాలువలు వంటి అనేక అభివృద్ధి పనులు చేశారని అన్నారు. బుగ్గపాడు గ్రామంలో మెగా ఫుడ్ పార్క్ ఏర్పాటు కోసం ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో భూమిని కేటాయించడం జరిగిందని, గత పాలకులు ఈ ఫుడ్ పార్క్ పై నిర్లక్ష్యం వహించగా, ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మౌళిక వసతుల పనులలో వేగం పెంచి నేడు ప్రారంభిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రి తుమ్మల ప్రతి రోజు ఈ ఫుడ్ పార్క్ ను ప్రస్తావిస్తూ, ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేశారని అన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను సంప్రదించి ఫుడ్ పార్క్ లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా డిప్యూటీ ముఖ్యమంత్రి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన లేకపోయారని మంత్రి తెలిపారు. ఐటి రంగం, ఉపాధి కల్పన జరగాలని, స్థానిక నిరుద్యోగ యువతకు బంగారు భవిష్యత్తు కల్పించాలని ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో మహిళలను లక్షాధికారులుగా తీర్చిదిద్దామని, నేడు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలను కోటీశ్వరులను చేసే కార్యక్రమానికి నాంది పలికామని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలతో చిన్న, సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయాలనుకుంటే అవసరమైన శిక్షణ అందిస్తామని అన్నారు. మహిళలు ఏర్పాటు చేసే పరిశ్రమల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో నూతనంగా రూపొందించిన ఎం.ఎస్.ఎం.ఈ. పాలసీ ప్రకారం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళలకు ప్రత్యేక ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామని అన్నారు.



సత్తుపల్లిలో మహిళలతో ఏర్పాటు చేసే ఇండస్ట్రియల్ పార్కుకు అవసరమైన స్థలాన్ని గుర్తించాలని, త్వరలోనే అక్కడ మౌళిక వసతులు కల్పిస్తామని మంత్రి కలెక్టర్‌కు సూచించారు. ఖమ్మంలో గ్రానైట్, రైస్ మిల్లర్లు, జిన్నింగ్ మిల్లు, మొదలగు 2300 పైగా పరిశ్రమలు ఉన్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో 10 వేల ఎం.ఎస్.ఎం.ఈ.







పరిశ్రమలు ఏర్పాటు కావాలని అన్నారు. ఆయిల్ పామ్ పంటల సాగు ద్వారా రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతోందని మంత్రి తుమ్మల విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఖమ్మం జిల్లాలో అందుబాటులో ఉన్నరా మేటిరియల్ వాల్యూ అడిషన్ చేస్తూ శాస్త్రీయ బద్దంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు ఆహ్వానం పలుకుతామని, రాష్ట్రంలో పెద్ద ఎత్తున పరిశ్రమలకు సబ్సిడీలు అందిస్తూ స్థానిక యువతకు ఉపాధి లభించేలా చర్యలుతీసుకుంటామని అన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కూడా లాభాలలో వాటా కల్పించింది ప్రజా ప్రభుత్వం మాత్రమేనని, ఇక్కడ పవర్ ప్లాంట్ ఏర్పాటు ప్రతిపాదనలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్తామని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ఫుడ్ పార్క్‌లో అధిక పరిశ్రమలు తీసుకుని వచ్చి ఈ ప్రాంత రైతులు పండించే జామ, కొబ్బరి కాయ, ఆయిల్ పామ్, మొదలగు పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని అన్నారు. బుగ్గ పాడు మెగా ఫుడ్ పార్క్ లో మొత్తం 200 ఎకరాలకు పైగా అందుబాటులో ఉందని, దీనిని పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకొని రావాలని అన్నారు. ఆహార శుద్ధి పరిశ్రమల ద్వారా రైతుల ఆదాయం పెరగాలని, అటువంటి పరిశ్రమలు టి.జి.ఐ.ఐ.సి. అధికారులు తీసుకోని రావాలని అన్నారు. గతంలో వైయస్సార్ హయాంలో శంకుస్థాపన చేసిన ఫుడ్ పార్క్ ను నాబార్డు నుంచి నిధులు తీసుకుని వచ్చి అవసరమైన వసతులు కల్పించామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఫుడ్ పార్క్ పరిధిలో లక్ష ఎకరాల వరకు భూమి ఉందని, ఇక్కడ పండించే పంటలు ఆహార శుద్ధి పరిశ్రమకు ఉపయోగపడతాయని అన్నారు. మంత్రి తుమ్మల మార్గదర్శకంలో జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు చర్యలు తీసుకుంటు న్నామని, ఖమ్మం జిల్లాలో 9 వేల ఎకరాలలో ప్రస్తుతం ఆయిల్ పామ్ సాగు పంట సాగు జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరం



6 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు విస్తరించే దిశగా కృషి చేస్తున్నామని అన్నారు. అదే విధంగా రెండు వేల ఎకరాలలో పండ్లు, కూరగాయల పంట పెరిగే దిశగా పని చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న నేపథ్యంలో బుగ్గపాడు గ్రామంలో మెగా ఫుడ్ పార్క్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం పరిధిలో జలగం వెంగళరావు, తుమ్మల నాగేశ్వర్ రావు, జలగం వెంకట్ రావు వంటి మహనీయులు ప్రతినిధులు వహించిన స్థానం నుంచి మహిళగా తాను ప్రాతినిధ్యం వహించడం చాలా గర్వంగా ఉందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు ప్రజల మేలు కోరుతూ అనేక కార్యక్రమాలను సంవత్సర కాలంలో అమలు చేశామని అన్నారు. 2008లో 200 ఎకరాలు సేకరించి ఫుడ్ పార్క్ కోసం శంకుస్థాపన చేసినప్పటికీ గత ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగా ప్రారంభానికి నోచుకోలేదని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రి తుమ్మల చొరవతో, ఐటి పరిశ్రమ శాఖ మంత్రి కృషి వల్ల పరిశ్రమలు వచ్చి నేడు ఫుడ్ పార్క్ ప్రారంభిస్తున్నామని అన్నారు. సత్తుపల్లిలో సింగరేణికి సంబంధించిన నాణ్యమైన బొగ్గు అందుబాటులో ఉందని ఇక్కడ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, బొగ్గు ఆధారిత చిన్న, సూక్ష్మ పరిశ్రమలు ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు వడ్డీ లేని రుణాల పథకాన్ని పునరుద్ధరించామని అన్నారు. మహిళలు ఆహార శుద్ధి రంగంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ముందుకు వస్తే వారికి రుణాలు అందించడంతో పాటు సబ్సిడీ కూడా ప్రభుత్వం అందిస్తుందని, దీనిని మహిళలు ఉపయోగించుకోవాలని అన్నారు. పొలాల వైపు వెళ్లే మార్గాల్లో రోడ్లు వేయాలని, బేతుపల్లి కాలువ, లంక సాగర్ ప్రాజెక్టు మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో టి.జి.ఐ.ఐ.సి మేనేజింగ్ డైరెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఆహార శుద్ధి పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక పాలసీ అమలు చేస్తుందని, వ్యవసాయ శాఖ మంత్రి ప్రత్యేక చొరువతో బుగ్గ పాడు మెగా ఫుడ్ పార్క్ లో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేశామని అన్నారు. బుగ్గ పాడు లో ఉన్న సౌకర్యాలు హైదరాబాద్ ఇండస్ట్రియల్ పార్కుల లో కూడా లేవని, ప్రపంచ స్థాయి సదుపాయాలు ఉన్న ఈ ఫుడ్ పార్క్ లో మరిన్ని పరిశ్రమలు స్థాపించేలా కృషి చేస్తామని అన్నారు. అనంతరం ఫుడ్ పార్క్ లో పరిశ్రమలు పెట్టేందుకు ముందుకు వచ్చిన పారిశ్రామిక వేత్తలతో ఒప్పందాలు చేస్తూ భూ కేటాయింపులు జరిపారు. 50 కోట్లతో 10 ఎకరాలలో అక్వా ప్రాసెసింగ్ యూనిట్ ను సన్ బైట్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ, ఎకరంలో లక్ష్మీ నారాయణ ట్రేడర్స్ ద్వారా సిరియల్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. సుప్రీమ్ ప్రొడక్ట్స్, మోనాల్ గ్రాండ్ మార్ట్స్, సర్వ రాయల్ షుగర్స్ %డ% సి.హెచ్ వెంకటేశ్వర ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, టి.జి.ఐ.ఐ.సి ఈ.డి పవన్ కుమార్, కల్లూరు రెవెన్యూ డివిజన్ అధికారి రాజేంద్ర గౌడ్, జిల్లా హార్టికల్చర్ అధికారి మధుసూదన్, జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ సీతారాములు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ మోసం

- జిల్లా లో లక్ష మంది రైతులకు పైగా రుణమాఫీ కాలేదు
- రెండు లక్షల రూపాయలు లోపు పూర్తి అనే ప్రభుత్వ ప్రకటన మోస పూరితం
- రైతు రుణమాఫీ పై నేటి నుంచి రైతు పోరు బాట
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

జిల్లాలో లక్ష మంది రైతులకు పైగా రుణమాఫీ కాలేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. గురువారం ఖమ్మం సుందరయ్య భవన్లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన రైతు సంఘం సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ప్రక్రియ పూర్తి యినట్లు గా ప్రకటన చేయటం రైతులను



మభ్య పెట్టేందుకు అని అన్నారు, ఖమ్మం డిసిసిబి పరిధిలో 80 వేల మందికి పైగా రైతుల రుణమాఫీ చేయకుండా పూర్తి ఎలా అవుతుంది అని అన్నారు , నవంబర్ 30 రైతు విజయోత్సవ సభ లో విడుదల చేసిన మూడు వేల కోట్ల రూపాయల్లో ఒక రూపా యి కూడా ఇంకా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయలేదు అన్నారు. వ్యవసాయ అధికారులు, బ్యాంకు అధికారులు కనీసం నాలుగు విడత రుణమాఫీ జాబితాలో పేర్ల వివరాలు కూడా రైతులకు చెప్పె పరిస్థితి లేదని అన్నారు. ఆధార్ కార్డ్ బ్యాంకు ఎకౌంటు అనుసంధానం లో జరిగిన తప్పులు, ఇంటి పేర్లు, రైతులు పేర్లు, ఆధార్ కార్డు లో ఉన్న పేరు సరిపోల్చ లేదని టెక్నికల్ సమస్యలు పేరుతో వేలాదిమంది రైతులు రుణమాఫీ చేయలేదు అన్నారు, బ్యాంకులో రుణం పొందినప్పుడు పట్టాదార్ పాస్ పుస్తకం కలిగి ప్రస్తుతం పట్టాదారు పాస్ పుస్తకం లేని రైతులకు రుణమాఫీ చేయలేదని అన్నారు రైతు మరణించి ఉంటే అలాంటి వారికి కూడా రుణమాఫీ వర్తించలేదని అన్నారు . రుణమాఫీలో సమస్యలకు బ్యాంకు అధికా రులు, వ్యవసాయ అధికారుల తప్పిదంగా ప్రభుత్వం వారిపై మోపి సమస్య నుంచి తప్పు కోవాలని చూస్తుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే రుణమాఫీ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు, రుణమాఫీ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నుంచి జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో రైతు సర్వే, ఆందోళన వారం రోజులు పాటు కొనసాగిస్తాం అన్నారు. రైతులనుంచి వివరాలు సేకరణ పూర్తి చేసి పోరాటం నిర్వహించాలని సమావేశం తీర్మాని ంచింది, రైతులు పోరాటంలో స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి రమేష్, వాసిరెడ్డి ప్రసాద్, సహాయ కార్యదర్శులు చింత నిప్పు చలపతిరావు, ఎస్ కె మీరా,బిక్కసాని గంగాధర్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుతో లక్కినేని భేటీ



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రతో బీఆర్ఎస్ కొత్తగూడెం జిల్లా నాయకుడు లక్కినేని సురేందర్ భేటీ అయ్యారు. తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు మోరె భాస్కర్ అంతిమయాత్రలో పాల్గొనేందుకుఎంపీ రవిచంద్ర ఢిల్లీ నుంచి హుటాహుటిన బయలుదేరి కొత్తగూడెం వెడుతుండగా జిల్లాలోని టేకులపల్లి వద్ద సురేందర్ ఆయన్ను ఆపి కొద్దిసేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ తదితరులు ఉన్నారు.

## నేడు భక్త రామదాసు ఆడిటోరియంలో మహిళల రిజర్వేషన్లపై సదస్సు

- కరపత్రాల ఆవిష్కరణ



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

మహి మహిళా రిజర్వేషన్లు ముఖ్యంగా బహుజన మహిళల కర్తవ్యాలు అంశంపై రూపొందించిన కరపత్రాలకు గురువారం వీర నారీమణుల ఆశయ సాధన సమితి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సమితి జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి భూక్య ఉపేంద్రబాయి, బి.జ్యోతిలు మాట్లాడారు. ఖమ్మం నగరంలోని భక్త రామ దాసు కళాక్షేత్రంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు మహిళా రిజర్వేషన్లు, బహుజన మహిళల కర్తవ్యాలు అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు తెలిపారు. తొలుత స్థానిక పెవిలియన్ గ్రౌండ్ నుండి మయూరి సెంటర్, పాత బస్టాండ్ , ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మీదుగా భక్త రామదాసు కలెక్షేత్రానికి చేరుకోవటం జరుగుతుందని పేర్కొన్నారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు జాన్ బి , త్రివేణి , కార్యదర్శి చందు, సహాయ కార్యదర్శి విజయ , లలిత ,సుభద్ర , నాగేంద్ర , అరుణ , మాధవి , ప్రియాంక ,ఉష ,తారా దేవి , సుజాత ,సుజన , రమని , సంధ్య, చంద్రశ్రీ , శ్రీదేవి, జాన్సి, కల్పన, బుజ్జి ,సుశీల తదితరులు పాల్గొన్నారు.

# పంచ భూతాలను నాశనం చెయ్యొద్దు...

- మానవాళి వినాశనానికి నాంది పలకొద్దు
- నేడు ప్రపంచ నేల దినోత్సవం
- జలమిత్ర అవార్డ్ గ్రహీత మందడపు సుధాకర్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

కాలంతో పోటీపడుతూ పెరుగుతున్న జనాభా అర్బనైజేషన్. పారిశ్రామిక అభివృద్ధి ప్రగతి వెలుగుల వెనుక చీకటిలా కమ్ముకొ స్తోన్న కాలుష్య భూతం... నేల దినోత్సవం సందర్భంగా మనం ముందు తరాలకు నష్టం లేకుండా మనం పర్యావరణం పరిరక్షణ కోసం ఏం చేయాలి నా అనుభవాలు... ప్రకృతి ప్రసాదించిన పంచ భూతాల ను నాశనం చేయొద్దు..మనం నివసిస్తున్న భూమిని నిస్సారంగా మార్చుకొవద్దు.... రసాయన ఎరువుల తొ నేలతల్లి జీవం లేకుండా చేయొద్దు..మట్టి వాసన రాక పోతే ఆ నేల లో జీవం లేనట్టు....ఆ నేలలో ఏ పంట వేసినా నష్టమే..కూర్చున్న కొమ్మ నరుకున్నట్టు మనం భూమి తల్లిని రసాయన ఎరువుల తొ మైనింగ్ తొ ప్లాస్టిక్ భూతం తొ నిస్సారం గా మార్చి..అడవుల ను నరికి....భూమిని నాశనం చేస్తే భవిష్యత్ తరాల కు అన్యాయం చేసినట్లే..ఈ వాతావరణంలో ఒక్క నిమిషం గాలి ఆగిపోతే 900 కొట్ల జనాభా శవాల దిబ్బ గా ఈ భూమి మారిపొద్ది..పంచ భూతాల్లో అతి ముఖ్యమైంది గాలి....దేవుడు ప్రసాదించిన గాలీ ని కాలుష్యం చేస్తున్నాం..ప్రపంచీకరణ పేరుతో మనకు జీవితాలు ప్రసాదించిన పంచ భూతాలైన భూమిని నాశనం చేసి గాలిని కాలుష్యంగా మార్చి నీటి వనరులను కాలు ష్యం చేసి...అగ్ని తొ అడవుల ను కాల్చి ఆకాశాన్ని కాలుష్యం గా మార్చి..నోరు లేని ప్రకృతి



మనల్ని ఏమి చేస్తాదని వీర్ర వీగు తుంటే..ఏ తల్లి తన బిడ్డ ల ను చంపుకోధు కాబట్టి మానవాళి ని బిడ్డ లు గా భావించే ప్రకృతి మీరు కట్ట బాట్లు తప్పుతున్నరనీ హెచ్చరించడం కోసం... భూమి..భూకంపాలతో, గాలీ..కరొనా లాంటి వైరస్ నీరు.. కలరా, నిప్పు...అగ్ని ప్రమాదాలు బస్ లు రైళ్లు విమానాలు తగలపడటం, ఆకాశం ... పిడుగులు కురిపిస్తుంధి..ప్రకృతి ఒక్కో రూపం లో నిరసన తెల్పుతున్నా..మనం మారం...ఎందుకంటే మనం అప్డేట్ వెర్షన్.. కరొనా తొ కాల్జనం కళ్ల ముందు కనపడు తుంది..నేల దినోత్సవం సందర్భంగా మీకు నా విన్నపం .మీరు ఎలా బ్రతుకుతున్నరు..మీరు ఎంత ప్రమాదం తొ జీవనం సాగిస్తున్నరు..మనం లేచిన దగ్గర నుంచి చూద్దాం..మనం వాడే టూత్ పేస్ట్ లు లెకముంధు అప్పటి జనం ఎలా ఉన్నరు.....ఇన్ని డెంటల్ హాస్పిటల్స్ ఉన్నాయా?...ఆలొచించాలీ..పాలు......అధిక ఉత్పత్తి కోసం భహుళ జాతి కంపెనీలు స్టేరాయిడ్స్ వాడి మనల్ని మన భవిష్యత్తు తరాల కు ఎంత నష్టం చేస్తున్నరు..... ఆలొచించాలీ...నేను చెప్పె అతి ముఖ్యమైనది ..ఎ ఇంట్లో చూసినా బీపీ.....షుగర్.....క్యాన్సర్.... కామన్ జబ్బులుగా మనకు ప్రకృతి వల్ల వస్తుందా..?...మారిన మన జీవన శైలా ఆలొచించాలీ.?.. బుద్ది జీవులు ఆలోచించి జాగ్రత్త పడక పోతే.. కరొనా లాంటి మహమ్మారులు ఎన్ని చూడాలో.....ఐనా మనం ఎంత వినాశనం చెసినా ముందు తరాలు మనల్ని నిలదీసి అడగ దానికి మనం బతికి ఉండంగా..హా నాకెందుకులె నేను హాయిగా కంపర్ట్ గా బతుకుతున్న లేదా? భూమి నిస్సారం గా మారితే ఎంటీ..? .గాలి కాలుష్యం గా మారితే ఎంటీ ? ..స్టిరాయిడ్స్ ఉన్న పాలు చికెన్ తింటే ఇప్పుడే చావం గా ?...జనిటికల్ మోడిఫయింగ్ విత్తనాలు వస్తే నా కేంటీ అని ప్రతి ఒక్కరు అనుకున్నంత కాలం.....మనకు వినాశానాలె... మనం మారాలీ పంచ భూతాలు కాలుష్యం కాకుండా మొక్కలు నాటాలీ....మనం సామాజిక భాధ్యత గా పర్యావరణం కాపాడకపోతే ఇక ఈ విపత్తుల నుంచి ఎవ్వరు కాపాడలేరు...గ్రీన్ ట్రీస్.....క్లీన్ బ్రీత్..

## హరీష్ రావుని ఎదుర్కొనే దమ్ము లేక అక్రమంగా అరెస్టు

- బీఆర్ఎస్ నేతలు తాతా, సండ్ర




ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుని ఎదుర్కొనే దమ్ము లేకనే కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రమంగా ఆయనని అరెస్టు చేశారని వారు మండిపడ్డారు. రేపు డిసెంబర్ 9 తారీకు నుండి అసెంబ్లీ మొదలవుతుంది కాబట్టి వీళ్ళు అసెంబ్లీకి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వం – చేస్తామని చెప్పి రైతులకు ఎంతో మోసం చేసిన రైతు రుణమాఫీ, రైతుబంధు ఇవ్వలేమని, ప్రజా సమస్యలపై అసెంబ్లీ వేదికగా నిలదీస్తారని భయపడి మాజీ మంత్రి హరీష్ రావుని అక్రమంగా అరెస్టు చేశారని ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య విమర్శించారు. ఈ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించారు.

## యూత్ కాంగ్రెస్ ఎన్నికల విజేతలకు సన్మానం



దుమ్ముగూడెం కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఎన్నికల( ఐ వై సి )లలో దుమ్ముగూడె%శీ% మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ , వైస్ ప్రెసిడెంట్స్‌గా గంటల ప్రశాంతి, కారం నవీన్, బుర్రి లావణ్య , జనరల్ సెక్రెటరీగా పూజారి రాజేష్ లు ఎన్నిక కాగా భద్రాచలం నియోజకవర్గ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్ కుమార్, జిల్లా జనరల్ సెక్రెటరీగా చింతిరాల సుధీర్ , జిల్లా సెక్రెటరీగా తెల్లం నరేష్ ఎన్నిక కాబడ్డారు. వీరిని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రం లక్ష్మీనగరం పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినీల్ సాలు వాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి యువతే వెన్నెముక అని అన్నారు. వివిధ పదవుల్లో ఎన్నికైన అభ్యర్థులు యువతలో కాంగ్రెస్ పార్టీని విస్తరించడానికి బలోపేతం చేయడానికి కృషి చేయాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ కనుబుద్ది దేవా,సీనియర్ కాంగ్రెస్ నాయకులు స్వామి, తెల్లం హరికృష్ణ, డింగి సందీప్ రెడ్డి, మున్న, శంకర్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడి పాడె మోసిన ఎంపీ వద్దిరాజు

- భాస్కర్ కు కడసారి వీడ్కోలు

వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కొత్తగూడెంలో తెలంగాణ ఉద్యమ భాస్కరుడి కి ఘనంగా నివాళు లర్పించారు. తెలంగాణ మలిదశ ఉద్యమం సందర్భంగా కొత్తగూడెం ప్రాంతంలో అగ్రభాగాన నిలిచి పోరాడిన బీఆర్ఎస్ నాయకుడు మోరె భాస్కర్ బుధవా రం అకాల మృత్యువుకు లోనయ్యారు. భాస్కర్ అకాల మృతి పట్ల దిగ్భ్రాంతి చెందిన ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్ కేటీఆర్ సూచన మేరకు ఢిల్లీ నుంచి హుటాహుటిన కొత్తగూడెం చేరుకుని పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, జేవీసీ ఛైర్మన్ ఉప్పల వెంకట రమణలతో కలిసి ఆయన భౌతికకాయం గులాబీ జెండా కప్పి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పుట్టెడు దుఃఖంతో ఉన్న భాస్కర్ సతీమణి పార్వతి, కుమారులు పవన్ కళ్యాణ్, చాణక్యలను ఎంపీరవిచంద్ర, కాంతారావు, వెంకటేశ్వరరావు, రాజేందర్, వెంకటరమణ ఓదార్చారు.ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్, ఎమ్మెల్సీ కవితలకు ఫోన్ చేసి భాస్కర్ సతీమణి పార్వతి, కుమారులు పవన్ కళ్యా ణ్, చాణక్యలతో మాట్లాడించి, తాము అండగా ఉంటామన్న భరోసానిచ్చారు. భాస్కర్ అంతిమయాత్రలో ఎంపీ వద్దిరాజు పాల్గొని దగ్గర నుండి అంత్యక్రియలు పూర్తి చేయించారు. బీఆర్ఎస్ శ్రేణులు, కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు,ఉద్యమ సహచరు ల అశ్రునయనాల మధ్య భాస్కర్ కుమారులు పవన్ కళ్యాణ్, చాణక్యలు తండ్రి అంతిమ సంస్కారాలు జరిపారు. అకాల మృత్యువుకు లోనైన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నాయకుడు,తన సన్నిహితుడు



మోరె భాస్కర్ భౌతికకాయాన్ని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సందర్శించి ఘనంగా నివాళుల ర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు బీఆర్ఎస్ అధినేత కల్వకుం ట్ల చంద్రశేఖర రావు నాయకత్వాన ఉవ్వెత్తున ఎగిసిపడిన ఉద్యమంలో భాస్కర్ చురుకైన పాత్ర పోషించారు. గత అసెంబ్లీ, లోకసభ ఎన్నికలు, దీక్షాదివస్ తదితర సందర్భాలలో పార్టీ ఇంఛార్జిగా ఉన్న ఎంపీ రవిచంద్రతో భాస్కర్ కలిసి పనిచేశారు. వారం కిందట దీక్షా దివస్ వేదికపై తాను సన్మానించిన ఉద్యమ భాస్కరుడు ఆకస్మికంగా అస్తమించా దన్న వార్త తెలిసి ఎంపీ వద్దిరాజు దిగ్భ్రాంతి చెందారు. పార్లమెంట్ సమావేశాలలో ఏ మాత్రం తీరిక లేకుండా ఉన్న ఎంపీ రవిచం ద్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారా వు సూచన మేరకు ఢిల్లీ నుంచిహుటాహుటిన గురువారం పొద్దున్నే కొత్తగూడెం చేరుకున్నా రు. ఎంపీ రవిచంద్ర మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, రేగా కాంతారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, జేవీసీ ఛైర్మన్ ఉప్పల వెంకట రమణలతో కలిసి కొత్తగూడెం నాగ య్య గడ్డలోని భాస్కర్ నివాసానికి చేరుకుని ఆయన భౌతికకాయంపై గులాబీ జెండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించా రు. పుట్టెడు దుఃఖంతో ఉన్న ఆయన సతీమ ణి పార్వతి, కుమారులు పవన్ కళ్యాణ్, చాణక్యలను రవిచంద్ర, వెంకటేశ్వరరావు, కాంతారావు, రాజేందర్, వెంకటరమణలు ఓదార్చారు, పరామర్శించారు. అలాగే, ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షు లు కే.టీ.రామారావు,ఎమ్మెల్సీ కవితలకు ఫోన్ చేసి పార్వతి, కుమారులు పవన్ కళ్యాణ్ చాణక్యలతో మాట్లాడించి, తాము అండగా ఉంటామన్న భరోసానిచ్చారు. ఇప్పుడు తాను కేరళలో ఉన్నానని, త్వరలోనే మీ ఇంటికి వచ్చి అందరిని కలుస్తానని, ఆత్మస్థైర్యంతో ఉండాలని కేటీఆర్ వారితో మాట్లాడుతూ చెప్పారు.మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు కుమారుడు రాఘవ,ఆయన సహచరులు అన్వర్ పాషా, బత్తుల వీరయ్యలు భాస్కర్ భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. ఉద్యమకారులు తొగరు రాజశేఖర్,రాజుగౌడ్,అనుదీప్,పగడాల నరేందర్, సుబ్బారావు,నవతన్ కుమార్, శ్రీపాద సత్యనారాయణ, మన్సూర్, సింధూతపస్వి, రవి గౌడ్, మంజూర్ తదితరులు తమ ఉద్యమ సహచరుడు భాస్కర్ అంతిమయాత్రలో పాల్గొని ఘనంగా వీడ్కోలు పలికారు. అంతిమయాత్ర డప్పుచప్పుళ్ళు,టపాకాయాల పేలుళ్ళు,"జై తెలంగాణ జైజై తెలంగాణ,"జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్", "వర్ధిల్లాల్లి వర్ధిల్లాల్లి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి", "అమర్ హై అమర్ హై మోరె భాస్కర్ అమర్ హై","జోహార్లు జోహార్లు తెలంగాణ అమరవీరులకు జోహార్లు"అనే నినాదాలు, పొనుగోడు స్వయంకృషి డప్పు కళాకారుల పాటల మధ్య కొనసాగింది.బీఆర్ఎస్ శ్రేణులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఉద్యమ సహచరుల అశ్రునయనాల మధ్య భాస్కర్ అంతిమయాత్ర నాగయ్య గడ్డ నుంచి పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్,ఆ తర్వాత రామవరం శ్మశాన వాటిక చేరుకుంది. అంతిమయాత్రలో ఎంపీ రవిచంద్ర ఉద్యమ భాస్కరుడి భౌతికకాయం ఉంచిన పాడె మోసి ఆయన కుమారులు పవన్ కళ్యాణ్, చాణక్యల చేత దగ్గరుండి తండ్రి అంతిమ సంస్కారాలు జరిపించారు.

# ఈనెల 8న ఓహో.. మేఘ మాలా సినీ సంగీత విభావరి

ఖమ్మం కల్చరల్, కెరటం న్యూస్

భక్తరామదాసు కళాక్షేత్రం లో ఈనెల 8 ఆదివారం సాయంత్రం 4:30 ల నుండి... 5.15 వరకు చిన్నారి "వినూత్న %c% వి.లాస్య" లచే సినీ, పాటల నృత్యప్రదర్శన ఉంటుందని . ఆ తర్వాత సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు స్వర సుధ" మ్యూజిక్ యూనిట్– ఖమ్మం వారి ఆధ్వర్యంలో అమర గాయకులు పద్మ శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 102వ జయంతి సందర్భంగా ఘంటసాల పాటల పండుగ ఓహో.. మేఘ మాలా... "అర్ధశత గాన స్వరార్చన" ను ప్రముఖ గాయనీ గాయకులచే సినీ సంగీత విభావరి ఘనంగా నిర్వహిస్తున్నామని అధ్యక్షులు కొమర్రాజు మాధవరావు తెలిపారు . సన్మాన గ్రహీతులు ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షులు డా"



కార్యక్రమంలో ముఖ్యసలహాదారులు "సుజనహిత " శ్రీమతి డా" వనం కృష్ణవేణి , గౌరవ అధ్యక్షులు పారుపల్లి సురేష్ , ఉపాధ్యక్షులు వివి రెడ్డి , కోశాధికారి పి.జె.వినయ్ కుమార్ , వేదిక పర్యవేక్షులు

నాగబత్తిని రవి , రంగస్థల కళాకారులు సినీ నటుడు హైదరాబాద్ ప్రాంతానికి చెందిన ఎండి జమా . పై సన్మాన కార్యక్రమంలో భాగంగా రంగస్థలం కళాకారులు శ్రీ పొదిల వెంకటేశ్వర్లు చే వారి సతీమణి కీర్తిశేషులు పొదిల వెంకటమ్మ జ్ఞాపకార్థకంగా 27 మంది కళాకారులకు మెడల్స్ %c% షీల్డ్స్ తో సత్కార కార్యక్రమం ఉంటుందన్నారు . ఈ

పిన్నెల్లి యాదగిరి , ప్రోగ్రాం కన్వీనర్ కె.వి.రమణా రావు లు పాల్గొన్నారు . కార్యక్రమ వ్యాఖ్యాత గా అఖండ నంది అవార్డు గ్రహీత ఖమ్మం కు చెందిన కళావాచస్పతి శ్రీ జి. రవీందర్ వహిస్తారని అలాగే ఆర్కెస్ట్రా స్వర సుధ" బృందం అని తెలిపారు.

# బంగ్లాదేశ్ మైనారిటీ హిందువులపై దాడులను పౌర సమాజం నిరసించాలి

- సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

బంగ్లాదేశ్ లో విద్యార్థుల తిరుగుబాటు అనంతరం మత చాందసవాదుల రాజకీయ ఆధిపత్యం కారణంగా అరాచక వాతావరణ ఏర్పడిందని,బంగ్లాదేశ్లో ఆరు నెలలగా హిందూ మైనార్టీ పై జరుగుతున్న హింసను పౌర సమాజం నిరసించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ పిలుపునిచ్చారు. గురువారం నాడు స్థానిక రామ నర్సయ్య విజ్ఞాన కేంద్ర ంలో జరిగిన ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మత హింస పెరుగుదల పాలకవర్గాల వైఫల్యం సూచిస్తుందని మైనారిటీ హిందూ మహిళలపై అత్యాచారాలు బలవంతపు మతమార్పిడులు పాల్పడటం బంగ్లాదేశ్లో ప్రస్తుతం పాలిస్తున్న ప్రభుత్వం వైఫల్యంగా పరిగణించాలని ఆయన అన్నారు. తాత్కాలిక ప్రభుత్వం మైనారిటీల రక్షణ లో విఫలమైందని తేటతెలమవుతుందని ఆయన అన్నారు. ఈ దాడుల వెనుక రాజకీయ మత సామాజిక కారణాలు కనిపిస్తున్నాయి అక్కడ జరుగుతున్న దారుల్లో ప్రధానంగా హిందూ నివాసాలు దేవాలయాలు వ్యాపార లక్ష్యంగా దాడు జరుగుతున్నట్లు రిపోర్ట్స్ వస్తున్నాయి అని అన్నారు. హిందూ మైనారిటీలపై జరుగు




తున్న హింసకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్లో మైనారిటీ హిందువులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారని తమ రక్షణ తక్షణ చర్యలు చేప ట్టాలని ప్రభుత్వంని వారు డిమాండ్ చేస్తున్న స్పందించకపోవడం దుర్మార్గమని ఆయన అన్నారు. మైనారిటీల హక్కుల కోసం పనిచే స్తున్న సంస్థల ప్రతినిధులపై దేశద్రోహం కేసు బనాయి ఇంచటం సరైనది కాదని బంగ్లాదేశ్లో హిందువుల లక్ష్యంగా చేసుకొని హింసలు చేలరేగుతుందని అనేక ఇండ్లు దగ్ధమయ్యాయి. దేవాలయాల ధ్వంసం అయి నట్లు అధికారుల లెక్కలు తెలియజేస్తున్నట్లు. ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్ హిందూ, బుద్దిస్ట్, క్రిస్టియన్ యూనియన్ కౌన్సిల్ సంఘాలు సైతం ఆందోళన చెందుతు ంది ఆయన పేర్కొన్నారు. ఎక్కడ మైనారిటీ హక్కులు ఉల్లంఘన జరిగిన స్పందించాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై, మరియు బుద్ధి జీవులపై ఉందని ఆయన సందర్భంగా తెలి యజేశారు. ఈ సంఘటన ఆసరా చేసుకొని భారత్లో ఆర్ఎస్ఎస్,మతోన్మాద సంస్థలు హిందువులను ఐక్యత పరిచి ఉన్మాదాన్ని రెచ్చగొట్టేందుకు వాడుకుంటున్నా రని వీటి పట్ల ప్రజలు ప్రజాస్వామ్యక వాదులు మెలకు వతో వ్యవహరించాలని ఆయన సూచించా రు. బంగాళాలో జరుగుతు ంది హింసపై పౌర సమాజం స్పందించాలని పిలుపునిచ్చా రు. నిరుద్యోగాన్ని ఆసరా చేసుకొని బంగ్లాదే శ్లో మతఛాందస్వాదులు రాజకీయ అధికారం లోకి వస్తే భారత్లో అవినీతిపై జరిగిన పోరును ఆసరా చేసుకుని మతఛాందసవాదు ల అధికారంలోకి వచ్చారని ఏ మత చాంద సవాదమైన అది పౌర ప్రజాస్వామిక హక్కు లకు భంగం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఝాన్సీ కే శ్రీను లక్ష్మణ్ రాకేష్ ప్రేమ్ సింగ్పాల్గొన్నారు.

# ఆదర్శవంతంగా నందుల చిలక ప్రాథమిక పాఠశాల

**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

దుమ్ముగూడెం మండలం నర్సాపురం కాంప్లెక్స్ పరిధిలోగల నందల చిలక ప్రాథమిక పాఠశాల నిర్వహణ అన్ని పాఠశాలలకు ఆదర్శవంతమని కాంప్లెక్స్ నోడల్ ఆఫీసర్ బెక్కంటి శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఆ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ పాఠశాలలో పిల్లలకు అన్ని రకాల పండ్లు దొరికే విధంగా పండ్ల మొక్కలను నాటిన విధానం, విద్యార్థుల అభ్యసనా సామర్థ్యం చూడముచ్చటగా ఉందని అయన అన్నారు. ఈ సందర్భంగా ఈ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పిల్లలకు వంట చేసే బియ్యాన్ని తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం పరిచారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, వంట తయారు చేస్తున్న ఆయమ్మ సుబ్బలక్ష్మి ని ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాన్ని తరగతి వారీగా పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచి, పిల్లల్లో అభ్యసన సామర్థ్యాన్ని పెంచే దిశగా, జిల్లా కలెక్టర్ కృషిలో భాగంగా పాఠశాలలకు అందించిన నోటు పుస్తకాలపై జిల్లా విద్యాశాఖ



అధికారి ఇచ్చిన కార్యాచరణ ప్రణాళిక ప్రకారం విద్యార్థులతో రాయించాలని ప్రధానో పాధ్యాయిని నాగమణి కి సూచనలు చేశారు. నడికుడి ప్రాథమికోన్నత పాఠశాల సందర్శిం చిన ఆయన జిల్లా విద్యాశాఖ అధికారి ఇచ్చిన 90 రోజులు కార్యాచరణ ప్రణాళిక అనుగుణంగా విద్యార్థులతో రాయించు పనితీరును చూసి సంతృప్తి వ్యక్తపరిచి ఉపాధ్యాయుల కృషికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నందులచిలక అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన అయన ప్రభుత్వము అందించిన అన్ని రకాల బోధనోపకరణాల ప్రదర్శన, పిల్లలకు అందుబాటులో ఉంచిన విధానం చూస్తుంటే అంగన్వాడి కార్యకర్త పనితీరుకు అద్దంలా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ దుర్గారావు, ప్రధానోపాధ్యా యులు నాగమణి, కిషన్, వెంకటేశ్వరరావు, సుబ్బలక్ష్మి సుశీల, సమ్మక్క శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతల అరెస్టులు ప్రభుత్వ పిరికిపంద చర్య



**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

బిఆర్ఎస్ నేత మాజీ మంత్రి హరీష్ రావు అక్రమ అరెస్టును ఖండిస్తూ దుమ్ముగూడెం మండల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రం లక్ష్మీనగరం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ దుమ్ముగూడెం మండల కన్వీనర్ కనితి రాముడు కో కన్వీనర్ ఎండి జానీ పాషా లు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ప్రశ్నిస్తున్న మాజీ మంత్రి హరీష్ రావుని, జగదీష్ రెడ్డి ఎం.ఎల్.ఏ పాడి కౌశిక్ రెడ్డి రాష్ట్ర నాయకులు ఏనుగుల.రాకేష్ రెడ్డిలను అక్రమ అరెస్టులు చేసి నిర్బంధించడం అప్రజాస్వామికమని ప్రభుత్వ పిరికిపంద చర్య అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో నాయకులు దామెర్ల.శ్రీనివాస్, జుంజూరి. జయసింహ, తంతరపల్లి వెంకటేశ్వర్లు, మర్మం గంగరాజు, కుమ్మరికుంట సూర్య, కణితి.లక్ష్మణ్,జిలకర.గంగరాజు, వాగె.కృష్ణ,మాజీ సర్పం చ్ పోడియం రామయ్య,ఉమ్మినేని నాగరాజు,మాజీ ఎంపీటీసీ మడకం రామారావు, ఉబ్బా నరసింహారావు, తుర్రం.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల గిరిజన గ్రామాల్లో లార్డ్ జీసస్ గాస్పెల్ మినిస్ట్రీస్ సేవలు




**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

లార్డ్ జీసస్ గాస్పల్ మినిస్ట్రీస్ రిజిస్టర్డ్ సంస్థ ప్రతి సంవత్సరం క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని డిసెంబర్ నెలలో గిరిజన ప్రాంతాల్లోని నిరుపేద కుటుంబాలకు ఏదో రూపేనా సహాయం చేసి మానవత్వాన్ని చాటుకుంటుండగా లార్డ్ జీసస్ గాస్పెల్ మినిస్ట్రీస్ నిర్వాహకులు జడ మాధవి లత, జే వి జె ముఖర్జీ దంపతులు దుమ్ముగూడెం మండలంలోని రామచంద్రుని పేట గ్రామము వెనకనున్న దండకారణ్య ములో, చత్తీస్గఢ్ నుండి వచ్చిన వలస ఆదివాసి గ్రామం పుసుగుప్పలో సుమారు 50 మందికి శీతాకాలంలో చలినుంచి రక్షణ పొందడానికి ఉచితముగా ఉలన్ రగ్గులను పంపిణీ చేశారు ఈ ఈ సందర్భంగా సంస్థ అధినేత జడ మాధవి లత మాట్లాడుతూ మేలు చేయుట నీకు చేతనైనప్పుడు దానిని పొంద దగిన వారు నీ ఎదుటనే ఉన్నప్పుడు సహాయము చెయ్యకుండా వెనకకు తిరుగకూడదు అని ఏసుక్రీస్తు వారి బోధనలను గుర్తు చేశారు సంస్థ కార్యదర్శి. జె.వి జె. ముఖర్జీ మాట్లాడు తూ ఈ సంస్థ ద్వారా సుమారు 2001 సంవత్సరము నుండి ప్రతి సంవత్సరము సామాజిక సేవ కార్యక్రమ ములను చుట్టుపక్కల గ్రామాలలో నిర్వహిస్తూన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో చర్చి సభ్యులు కొరసా జాన్సన్,అబ్రహం, కారం రామకృష్ణ ,కొమరం ప్రసాదు తులసి కృపమ్మ, రూతు తదితరులు పాల్గొన్నారు.